**Press release**

## జనరల్ మర్చండైజ్ మరియు హోమ్ కేటగిరీల ను ప్రవేశపెట్టిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్

## పండుగ సీజన్ సందర్భంగా ఫ్యాషన్ విభాగం విస్తరణ

24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 1350కిపైగా నగరాలు, 8000 పిన్ కోడ్ లలో కిరాణాలు, రిటైలర్లకు జనరల్ మర్చండైజ్ లో సేవలందించనున్న ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్

- జనరల్ మర్చండైజ్ లో 24,000 ఉత్పాదనలను అందించనున్న ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్
- 1100కు పైగా కొత్త పట్టణాలు, 7000కుపైగా పిన్ కోడ్స్ కు ఫ్యాషన్ విభాగం విస్తరణ

బెంగళూరు, సెప్టెంబర్ 23, 2021: దేశీయంగా వృద్ధి చెందిన ఫ్లిప్ కార్ట్ గ్రూప్ బి2బి మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ నేడిక్కడ తన వేదికపై జనరల్ మర్చండైజ్ ను ప్రవేశపెట్టింది. తన యాప్ కు జనరల్ మర్చండైజ్ ను జోడించడం ద్వారా సాంకేతికతను ఉపయోగించి ఎంఎస్ఎంఇ లతో సహా రిటైలర్లను స్థానిక భారతీయ తయారీదారులతో అనుసంధానం చేయాలన్న తన ప్రయత్నాలను ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ మరింత పటిష్ఠం చేసినట్లయింది. కిరాణాలు, చిన్న రిటైలర్లకు ఇప్పుడు హోల్ సేల్ మార్కెట్ ప్లేస్ లో మరిన్ని ఉత్పాదనలు లభ్యమైనట్లయింది.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ జనరల్ మర్చండైజ్ పోర్ట్ ఫోలియో అనేది హోమ్ టెక్స్ టైల్స్, కుక్ వేర్, స్టోరేజ్, హోమ్ యాక్సెసరీస్, బొమ్మలు, లగేజ్, క్రీడలు, ఫిట్ నెస్ విభాగాల్లో 24,000 ఉత్పాదనలను కలిగిఉంది. ఆంధ్రప్రదేశ్, అసోం, బిహార్, ఛత్తీసగఢ్, డామన్ మరియు దియు, గోవా, గుజరాత్, ఝార్ఖండ్, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, పాండిచ్చేరి, రాజస్థాన్, సిక్కిం, తమిళనాడు, తెలంగాణ, త్రిపుర, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ లలో కిరాణాలు, రిటైలర్లకు ఇప్పుడు ఈ విభాగం లభ్యమవుతుంది.

ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇప్పుడు ఈ వేదిక 1350కిపైగా నగరాలు, 8000 పిన్ కోడ్ లలోని కొనుగోలుదారులకు డెలివరీని అందిస్తోంది. ఈ ఉత్పాదనలు అహ్మదాబాద్, దిల్లీ, జైపూర్, జలంధర్, లుధియానా, మీరట్, పానిపట్, రాజ్‌కోట్, సూరత్, తిరుప్పూర్ లకు చెందిన అత్యుత్తమ తయారీదారుల నుంచి ఈ ఉత్పాదనలు సేకరించబడ్డాయి. రాబోయే 6 నెలల్లో ఈ వేదిక 55,000 లిస్టింగ్స్ ను జోడించనుంది. 1,000 విక్రేతలను జోడించడం ద్వారా సరఫరా వ్యవస్థ ను మరింత పటిష్ఠం చేయనుంది.

ఈ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ ఆదర్శ్ మీనన్ మాట్లాడుతూ, "మా విస్తరణ ప్రకటన అనేది రిటైలర్లు, చిన్న వ్యాపారులు, కిరాణాలకు శ్రేయస్సును అందించేందుకు మాకు గల నిరంతర కట్టుబాటును తెలియజేస్తుంది. సాంకేతికతలో మాకు గల పటిష్ఠ శక్తిసామర్థ్యాలను ఉపయో

గించుకోవడం ద్వారా మేం విజయవంతంగా వృద్ధిని అందిస్తున్నాం. గణనీయ విలువ వద్ద చిన్న వ్యాపారులకు విస్తృత ఎంపికతో ఉత్పాదనలను అందిస్తున్నాం. మరిన్ని విభాగాలు జోడించడం, కీలక మౌలిక వసతులు జోడించడం, కార్యకలాపాలను పటిష్ఠం చేయడం ద్వారా మా విలువను పెంచుకోవడంలో కూడా మేం ఇన్వెస్ట్ చేస్తున్నాం. సాంకేతికత సాయంతో, సరైన పెట్టుబడులతో మేం చిన్న వ్యాపారులకు, కిరాణా వ్యాపారులకు జీవితాన్ని సులభం చేస్తున్నాం, వ్యాపారాన్ని మరింత లాభదాయకం చేస్తున్నాం” అని అన్నారు.

జనరల్ మర్చండైజ్ మార్కెట్ ముక్కచెక్కలుగా ఉంది. అధిక నాణ్యత బ్రాండ్లు, ఉత్పాదనలకు రిటైలర్లు అతి తక్కువ యాక్సెస్ కలిగిఉన్నారు. దాంతో వివిధ రకాల ఉత్పాదనల లభ్యత అనేది తగ్గిపోతున్నది. కేంద్రీకృత సరఫరా వ్యవస్థ అనేది దేశవ్యాప్తంగా ఉండే కొనుగోలుదారులను చేరుకోవడంలో ఉత్పత్తిదారులకు అవరోధాలను కలిగిస్తున్నది. ఈ విభాగంలోకి ప్రవేశించడం ద్వారా దీనిలో ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించడాన్ని, వ్యాపారం చేయడాన్ని సులభతరం చేయడాన్ని, తయారీదారులకు ఇతరులను చేరుకోవడాన్ని మెరుగుపర్చడాన్ని ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్  తన లక్ష్యంగా చేసుకుంది. అధిక నాణ్యమైన వాటి ఎంపికకు, కొనుగోలుదారుల సౌలభ్యానికి వీలు కల్పిస్తోంది.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్  తన ఫ్యాషన్ విభాగాన్ని దేశవ్యాప్త వినియోగదారులకు  విస్తరించింది. ఇప్పుడు ఇది 1100కు పైగా కొత్త పట్టణాలు, 7000కుపైగా పిన్ కోడ్స్ లో లభ్యమవుతుంది. పండుగ సీజన్ కు కొత్త ఊపును అందిస్తుంది. ఈ నగరాల్లోని ఫ్యాషన్ రిటైలర్లు ఇప్పుడు ఫ్లిప్ కార్ట్ ప్రయోజనాన్ని ఆనందించగలుగుతారు. ఈ వేదిక పై ఆర్డర్ చేసే దుస్తులు, పాదరక్షలపై మెరుగైన మార్జిన్ ను పొందగలుగుతారు. ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్  లో ఫ్యాషన్ విభాగం ఇ కామర్స్ ద్వారా ఎంతో వృద్ధిని సాధించింది. 29,000 మంది ఫ్యాషన్ రిటైలర్లు ఇందులో ఉన్నారు. 950 మంది విక్రేతలు వారికి తమ సేవలను అందిస్తున్నారు. వీరిలో అత్యధికులు దేశంలోని అతి పెద్ద ఫ్యాషన్ హబ్స్ కు చెందిన తయారీదారులు. ఆగ్రా, అహ్మదాబాద్, బెంగళూరు, దిల్లీ, హైదరాబాద్, ఇండోర్, జైపూర్, జలంధర్, కాంచీపురం, కాన్పూర్, కోల్‌కతా, లుధియానా, లక్నో, సూరత్, తిరుపూర్, వారణాసి వంటి కీలక దుస్తులు, పాదరక్షల హబ్స్ నుంచి  రాబోయే నెలల్లో ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్  విక్రేతల సంఖ్యను 2000కు పైగా పెంచడాన్ని లక్ష్యంగా చేసుకుంది.

2020 లో ప్రారంభమైన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ ఇప్పుడు బెంగళూరు, బిహార్, దిల్లీ, గురుగావ్, ముంబైలలో ఫ్యాషన్ విభాగం ద్వారా అందుబాటులో ఉంది. నిలకడగా కొత్త ప్రాంతాలకు విస్తరిస్తోంది.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్  అనేది రిటైల్ వ్యవస్థలో వన్ స్టాప్ సొల్యూషన్ గా ఉంది. గణనీయ విలువకు విస్తృత ఎంపికలను అందిస్తోంది. సాంకేతికతకు పెద్దపీట వేయడం వినియోగదారులకు ప్రయోజనాలను అందిస్తోంది. వారు వృద్ధిపథంలో పయనం కొనసాగించేలా చేస్తోంది. దేశంలోని చిన్న పట్టణాలతో సహా కిరాణాలు, ఎంఎస్ఎంఈలకు సేవలించేందుకు గాను, ఆవిష్కరించబడిన స్వల్పకాలంలోనే ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్  వేగం

గా ఎన్నో ప్రాంతాలకు తన లభ్యతను విస్తరించింది. ఫ్యాషన్, కిరాణా లతో పాటుగా జనరల్ మర్చండైజ్ కూడా ఇప్పుడు ఈ వేదికపై లభ్యమవుతోంది.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ ఫ్లిప్ కిరాణాలకు, రిటైలర్లకు మెరుగ్గా సేవలందించేందకు గాను కార్ట్ గ్రూప్ అనుభవాన్ని, పరిశ్రమ పట్ల గల అవగాహనను, డిజిటల్ రంగంలో గల సామర్థ్యాన్ని వినియోగించుకుంటోంది. ఇ-కామర్స్ వాడకాన్ని మరింత అధికం చేస్తోంది, దాన్ని తమ ప్రాధాన్యపూరిత విభాగంగా ఎంచుకునేలా చేస్తోంది. ఫ్లిప్ కార్ట్ దేశవ్యాప్తంగా 15 లక్షల మంది సభ్యులకు తన సేవలను అందిస్తోంది. వీటిలో కిరాణా, హోరెకా (హోటల్స్, రెస్టారెంట్స్, కెఫెటేరియాలు), ఒ అండ్ ఐ (ఆఫీసులు, ఇనిస్టిట్యూషన్స్) ఉన్నాయి.

ఫ్లిప్ కార్ట్ గ్రూప్ గురించి

ఫ్లిప్ కార్ట్ గ్రూప్ భారతదేశ అతిపెద్ద అగ్రగామి డిజిటల్ కామర్స్ సంస్థల్లో ఒకటి. దీని గ్రూప్ కంపెనీల్లో ఫ్లిప్ కార్ట్, మింత్రా, ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్, క్లియర్ ట్రిప్ ఉన్నాయి. భారతదేశంలో అగ్రగామి పేమెంట్స్ యాప్స్ లో ఒకటైన ఫోన్ పే లో ఈ గ్రూప్ మెజారిటీ వాటా కలిగిఉంది. 2007లో ప్రారంభమైన ఫ్లిప్ కార్ట్ లక్షలాది వినియోగ దారులు, విక్రేతలు, వ్యాపారులు, చిన్న కిరాణాలు భారతదేశ ఇ-కామర్స్ విప్లవంలో భాగమయ్యేలా చేసింది. ఇది 350 మిలియన్లకు పైగా కస్టమర్ బేస్ ను కలిగిఉంది. 80కి పైగా విభాగాల్లో 150 మిలియన్లకు పై గా ఉత్పాదనలను కలిగిఉంది. భారతదేశంలో ఇ-కామర్స్ ను ప్రజాస్వామీకరించేందుకు మేం చేస్తున్న ప్రయ త్నాలు, యాక్సెస్ కల్పించడం, అందుబాటులోకి తేవడం, కస్టమర్లకు ఆనందాన్ని అందించడం, ఈ వ్యవస్థలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించడం, ఎంట్రప్రెన్యూయర్లకు, ఎంఎస్ఎంఈలకు సాధికారికత కల్పించడం లాంటివన్నీ కూడా పరిశ్రమలోనే మొదటిసారి అని చెప్పదగ్గ వినూత్నతలను ప్రవేశపెట్టడంలో మాకు తోడ్పడ్డాయి. మా కొత్త డిజిటల్ మార్కెట్ అయిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ఇటీవల ప్రారంభించడం అనేది భారతదేశం లో కిరాణాలు,  ఎంఎస్ఎంఇల వృద్ధిని వేగవంతం చేయాలనే మా నిబద్ధత కు నిదర్శనం. ఫ్లిప్ కార్ట్ క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఇఎంఐ మరియు ఈజీ రిటర్న్స్ వంటి మార్గదర్శక సేవలకు ప్రసిద్ధి చెందింది – కస్ట మర్-సెంట్రిక్ ఆవిష్కరణలు ఆన్‌లైన్ షాపింగ్‌ను మరింత అందుకునేలా చేయగలవు, అవి మిలియన్ల మంది భారతీయులకు సరసమైనవిగా ఉన్నాయి. గ్రూప్ కంపెనీలతో కలిసి, ఫ్లిప్‌కార్ట్ టెక్నాలజీ ద్వారా భారతదేశంలో వాణిజ్య పరివర్తనను కొనసాగించేందుకు కట్టుబడి ఉంది.

For more information, please write to media@flipkart.com